వుదయం

గురువారం, అక్టోబర్ 09, 2025

## ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్ల పై హెూమ్ మంత్రి అనితతో చర్చించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు అక్టోబర్ 15 వుదయం న్యూస్ బ్యూరో :ఈ నెల 16వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనితతో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సమావేశమయ్యారు..కర్నూలు నగరంలోని మౌర్యన్ హెూటల్ లో మంత్రితో సమావేశమైన ఆయన, ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతా వ్యవస్థల పర్యవేక్షణ పై చర్చించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహచర మంత్రులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం

- కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లు జోరుగా



కర్నూలు అక్టోబర్ 15 వుదయం న్యూస్ బ్యూరో :ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటన సందర్భంగా జరుగుతున్న "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, అలాగే కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బృందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అద్భుత స్వాగతం పలుకుదాం. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని అన్నారు.తదుపరి, సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ విజయవంతం కోసం అందరూ ఒకే తాటిపై నిలిచి, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలుపుతాం - నంద్యాలలో రాష్ట మంత్రుల బృందం సమీక్ష



నంద్యాల అక్టోబర్ 15 వుదయం న్యూస్ బ్యూరో :నంద్యాల రాయలసీమ అభివృద్ధికి కేంద్ర బిందువైన ఉమ్మడి కర్నూలు జిల్లాలో అక్టోబర్ 16వ తేదీన జరగనున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బృందం ఈరోజు నంద్యాలకు చేరుకుంది. ఈ చారిత్రాత్మక పర్యటనను విజయవంతం చేసే కార్యాచరణపై చర్చించేందుకు నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రుల బృందం పార్టీ ముఖ్య నాయకులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో గౌరవనీయ మంత్రులు న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, పత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే రాధాకృష్ణ, శాప్ చైర్మన్ రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సం నాయుడు పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రులు సంయుక్తంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి పెద్దపీట వేస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మన ప్రాంతానికి రావడం అత్యంత సంతోషదాయకమని . ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ పర్యటన మరింత ఉత్తేజాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సభకు ఉమ్మడి కర్నూలు జిల్లా నలుమూలల నుండి లక్షలాదిగా తరలివచ్చే ప్రజలు, అభిమానులు, మరియు పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు . పోలీసు, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించామన్నారు . ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై మంత్రులు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుండి ప్రజలను చైతన్యవంతం చేసి, సభకు తరలించే బాధ్యతను నాయకులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటన కేవలం ఒక రాజకీయ సభ కాదని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి ఒక నూతన అధ్యాయం కానుందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి పర్యటన ద్వారా ఈ ప్రాంతానికి నూతన పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాయలసీమ ప్రజల తరఫున అపూర్వమైన, చారిత్రాత్మక స్వాగతం పలకడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని మంత్రుల బృందం స్పష్టం చేసింది.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవీఆర్ ప్రసాద్ , కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , శ్రీదేవి , జైనాబి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్ , కొండారెడ్డి , కృపాకర్ , 14వ వార్డు ఖలీల్ , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి , ఉప్పరి సురేష్ కుమార్ , గాలి చంద్రశేఖర్ , కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల మండలం ,గోస్పాడు మండలం ఎంపీడీవోలు మరియు ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.

జగ్గంపేట అక్టోబర్ 15: వుదయం న్యూస్. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జగ్గంపేటలో ఘనంగానిర్వహించారు.స్థానిక శివాలయం వీధిలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. పేపర్‌బాయ్ నుంచి దేశానికి రాష్ట్రపతికి ఎదిగిన ఆయన జీవితం అందరికి ఆదర్శమన్నారు. ఆయన జన్మదినాన్ని యుఎన్‌వో అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన దేశ రక్షణ శాఖకు శాస్త్రవేత్తగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు కే ఝాన్సీ లక్ష్మి, టీచర్స్ వై విజయలక్ష్మి, కే అనిత, ఆర్ సి హెచ్ వెంకటేశ్వర్లు, కే సతీష్ బాబు, కే ఎస్ హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం యువత కు ఆదర్శం



కర్నూలు అక్టోబర్ 15 వుదయం న్యూస్ బ్యూరో : కర్నూలు, బి- క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. దేశం గర్వించదగిన గొప్ప శాస్త్రవేత్త కలాం అని , ఆయన జీవితం నేటి యువత కు ఆదర్శం అని , ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని కూడా పిలుస్తారని, క్షిపణి మరియు అణు కార్యక్రమాల అభివృద్ధిలో అబ్దుల్ కలామ్ కీలకపాత్ర పోషించారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కలాం అణు పరిశోధన లో చేసిన విశిష్ట సేవలను స్మరించుకుని, వారి యొక్క ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో లెక్చరర్స్ విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, సోమేష్ , సుజాత, లక్ష్మి ,గిరిజారాణి పార్థసారథి పటేల్, చిన్న మల్లేశ్వరుడు, ఉల్లోజి రావు, శ్రావణి,బాల శంకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## 90 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు.....

- ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి డిమాండ్.......



కడప అక్టోబర్ 15 వుదయం న్యూస్రైతులకు అవసరమైన 3లక్షల 50 వేల క్వింటాల్లను సెనగలను 90శాతం సబ్సిడీతో తక్షణమే అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాభి సీజన్లో మూడు లక్షల 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని ఎకరాకు 40 కేజీల చొప్పున హెక్టారుకు ఒక క్వింటా క్వింటా విత్తనాలు అవసరమన్నారు. నాణ్యమైన సెనగ విత్తనాలను రైతులకు అందించి ఆదుకోవాలని అన్నారు. రభి సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇంతవరకు సెనగ విత్తనాలను అందించలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కడప, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, సత్య సాయి, బాపట్ల బాపట్ల, నంద్యాల,పలనాడు గుంటూరు, నంద్యాల పలనాడు గుంటూరు, ఎన్టీఆర్ తదితర జిల్లాలలో శనగ పంట బాగా సాగుతుందని వివరించారు. కౌలు చెల్లించి భూములను అన్ని రకాలుగా సిద్ధం చేసుకుని విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. అదును ప్రారంభమైనప్పటికీ విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని చెప్పారు. విత్తనాలను ఎప్పుడు కొనుగోలు చేస్తారు. ఎప్పుడు వాటిని శుద్ధి చేస్తారు. ఎప్పుడు రైతులకు అందజేస్తారో అర్థం కాని పరిస్థితిలో ఉందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి మార్కెట్లో రైతులు విత్తనాలు కొనలేక ఆర్థిక ఇబ్బందులు రైతాంగం సతమతమవుతుందన్నారు. గత ఏడాది పండించిన శనగ పంటకు కనీసం మద్దతు ధర కూడా లభించకపోవడం కోల్డ్ స్టోరేజీలలో పెట్టుకుని రైతులు వడ్డీ భారంతో రైతాంగం కృంగిపోతుందని అన్నారు, గతంలో ఉన్న విత్తనాల బకాయిలు 80 కోట్ల రూపాయలు, ప్రస్తుతం విత్తనానికి అవసరమైన 30 కోట్లు తక్షణమే చెల్లించి నాణ్యమైన విత్తనాలను ముఖ్యంగా సర్టిఫైడ్ విత్తనాలను రైతాంగానికి అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పార్లమెంటు క్యాబినెట్లో రాయలసీమ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంగా తీర్మానం చేయాలి

- రాయలసీమ పాలకులు మోడీపై ఒత్తిడి తేవాలి
- ప్రధానమంత్రి మోడీకి లేఖ
- డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి

కడప అక్టోబర్ 15 వుదయం న్యూస్పార్లమెంట్ (లోకసభ, రాజ్యసభ) సమావేశాలు ఎప్పుడు జరిపినా అఖిలపక్ష సమావేశాలుఎప్పుడు జరిపినా కూడా క్యాబినెట్లో బిల్లు ప్రవేశపెట్టి రాయలసీమను కేంద్రపాలిత ప్రాంతంగా 2029 సంవత్సరముముగిసేలోపల ఏర్పాటు చేయడమా లేక 1951 సం అప్పటి మద్రాసు రాష్ట్రంలో వున్నటువంటి, కడప,కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, వేలూరు, కృష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్తో కలిపి 12 జిల్లాలతో ప్రత్యేక రాయలసీమ ప్రాంతంగా ఆమోదించి తీర్మానము చేయుట.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ననుసరించి 12 జిల్లాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా (రాయలసీమ)పార్లమెంట్ (లోకసభ, రాజ్యసభ) సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి తీర్మానం చేసియీ ప్రాంత ప్రజల మనోభావాన్ని గౌరవించండని, అలాగే రాయలసీమ పాలకులు మోడీపై ఒత్తిడి తేవాలని ప్రధానమంత్రి మోడీకి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్. కుంచం వెంకటసుబ్బారెడ్డి లేఖ రాశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం 3 కొత్త రాష్ట్రా ఏర్పాటు లేదా ప్రస్తుతము వున్న రాష్ట్రాలలో, ప్రాంతాలలో మార్పులు, చేర్పులు, సరిహద్దులలో మార్పులు, పేర్లలో మార్పుకు సంబంధించిన అంశంపై ఎవరికి అధికారంవుందో వివరిస్తుంది. పార్లమెంటు చట్టం ద్వారా యీ క్రింది అధికారాలను కలిగి వుందని రాజ్యాంగంలోనిఆర్టికల్ 3 (ప్రైవేట్ బిల్లు) స్పష్టం చేస్తున్నది.ప్రస్తుతము వున్న రాష్ట్రంలోని ఒక ప్రాంతాన్ని వేరుచేసి గాని, రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలను కలిపిగాని, ఒక రాష్ట్రం భూ భాగానికి మరో ప్రాంతాన్ని కలిపి గాని కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు.ఏదైనా ఒక రాష్ట్ర భూభాగాన్ని విస్తరించడం ద్వారా గానీ,ఏదైనా ఒక రాష్ట్ర భూభాగాన్ని తగ్గించడం ద్వారా గానీ,ఏదైనా ఒక రాష్ట్ర సరిహద్దుల్ని మార్చడం ద్వారా గానీ,ఎదైనా ఒక రాష్ట్ర పేరును మార్చడం ద్వారా గానీ,రాష్ట్రం ఏర్పాటు చేసేందులకు రాష్ట్రపతి సిఫారసు మేరకు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెడతారు.అయితే యీ బిల్లును సంబంధిత రాష్ట్ర శాసనసభకు తమ అభిప్రాయాలను తెలిపేందుకు రాష్ట్రపతిపంపిస్తారు. శాసనసభకు పంపించిన బిల్లులో ఎంత సమయములోగా వారి అభిప్రాయాలు చెప్పాలోపేర్కొంటారు. రాష్ట్రపతి సమయాన్ని పెంచవచ్చు. ముందు పేర్కొన్న సమయము లేదా పెంచిన గడువులోగా శాసనసభ తన అభిప్రాయాన్ని తెలుపవలసి వుంటుంది.రాజ్యాంగంలోని యీ సంబంధిత అధికరణలను సాధారణంగా చదివినా కూడా ఒక విషయము స్పష్టంగా అర్థమవుతుంది. ఒక రాష్ట్రాన్ని విభజించి రెండుగా లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలను కలిపి లేదా మరే విధంగానైనా కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి చట్టం చేసే అధికారం పార్లమెంటు పరిధిలోనే వుంటుంది.సంబంధిత రాజ్యాంగ అధికరణలను, దానిపై రాజ్యాంగ నిపుణులు యిచ్చిన వివరణలను పరిశీలిస్తే మరో విషయము తేటతెల్లమవుతుంది. రాష్ట్ర విభజన చట్టం ద్వారా ప్రభావితమవుతున్న రాష్ట్రం లేదా రాష్ట్రాల శాసనసభ అభిప్రాయాన్ని తీసుకోవడానికి బిల్లును పంపించడం తప్పని సరి. అయితే యిచ్చినసమయంలో శాసనసభ తెలిపిన ఏ అభిప్రాయాన్ని అయినా ఆచరించడం తప్పని సరికాదు.ఒకవేళ యిచ్చిన సమయంలో బిల్లుపై సంబంధిత శాసనసభ తన అభిప్రాయాలను తెలుపకపోయినా,పార్లమెంటు ఆ బిల్లును యథాతథంగా గాని, సవరించి గానీ ఆమోదించే అధికారం పార్లమెంటుకువుంటుందని రాజ్యాంగం స్పష్టం చేస్తోంది."శ్రీ బాగ్ ఒప్పందం చరిత్రలోకలుక్కుమంటున్న జ్ఞాపకం. రాయలసీమకు జరిగిన అన్యాయానికి నిలువెత్తు నిదర్శనం. యీ ఒప్పందం అమలుకాని వైనాన్ని కలుకుంటుంటే చాలు, గుండె భగ్గుమంటుంది.మద్రాసు లోని కాశీనాథుని నాగేశ్వరరావు గారింటి పేరు శ్రీభాగ్. ఈ ఇంటిలో కోస్తా నాయకులకు, రాయలసీమ నాయకులకు మధ్య 1937 నవంబరు 16వ తేదీన ఒక ఒప్పందం కుదిరింది. యీ ఎనిమిది దశాబ్దాలలో ఆ ఒప్పందంలోని ఓ ఒక్క అంశమూ కూడా అమలుకు నోచుకోలేదు.మనం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వున్నప్పుడు తెలుగువాళ్ళని తమిళులు వెనక్కి నెట్టేస్తూ ముందుకు పోతున్నారనిమనవాళ్ళలో అందోళన నెలకొంది. ఫలితంగా ప్రత్యేక తెలుగు రాష్ట్రంగా ఏర్పడాలనే భావన పెరిగింది.తొలి ఆంధ్ర మహాసభ 1913లో బాపట్లలో జరిగింది. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం యీ సభల్లో తీర్మానంచేశారు. అప్పటికే రాయలసీమ వారికంటే తాము అధికులమన్న భావన కోస్తా జిల్లా వారిలో పాతుకుపోయింది.ఆ సభలో రాయలసీమ వాసుల్లో భయాందోళనలు నెలకొన్నాయి, ఆసభల్లోనే రాయలసీమ వాసుల అసమ్మతి స్వరం వినిపించింది. "సీమ వాసులు" ముందుగా భయపడినట్లుగానే 1926లో విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్నిఏర్పాటు చేశారు.రాయలసీమ నాయకులను బుజ్జగించకపోతే తెలుగువాళ్ళకు ప్రత్యేక రాష్ట్రము సాధ్యంకాదని కోస్తా నాయకులు ఆపనికి పూనుకున్నారు. 1937లో విజయవాడలో జరిగిన ఆంధ్ర మహాసభ రజతోత్సవ సభల సందర్భంగా రాయలసీమనాయకులను ఏనుకు అంబారీలపై ఊరేగించారు. యిలాంటి సంభావనలకు, సన్మానాలకు పప్పూరి రామాచార్యులువంటి "సీమ" నాయకులు లొంగలేదు.ఫలితంగా యిరువైపులా వున్న పెద్ద మనుష్యుల మధ్య శ్రీ బాగ్ ఒక ఒప్పందం కుదిరింది. దీనిని "శ్రీబాగ్"ఒప్పందం అన్నారు. ఆ ఒప్పందంలో ముఖ్యాంశాలు యీ క్రింది విధంగా వున్నాయి.ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఒక కేంద్రం విశాఖలో, మరో కేంద్రం అనంతపురంలో ఏర్పాటు చేయాలి.నీటిపారుదల విషయములో రాయలసీమకు 10 సంవత్సరాలపాటు ప్రాధాన్యత యివ్వాలి. అవసరమైతేఅంతకంటే ఎక్కువ కాలం కూడా ప్రాధాన్యత యివ్వాలి. కృష్ణా, తుంగభద్ర, పెన్నా నదుల నీటి వినియోగములో భారీ పథకాలు రాయలసీమ కొరకు కేంద్రీకరించాలి.నీటి విషయములో వివాదం ఏర్పడితే రాయలసీమకే ప్రాధాన్యత యివ్వాలి.రాయలసీమ, కోస్తా జిల్లాలకు సమాన సంఖ్యలో శాసనసభ స్థానాలు కేటాయించాలి.రాజధాని కానీ, హైకోర్టుగానీ, రాయలసీమ వాసులు దేనినైతే కోరుకుంటారో దానినే రాయలసీమలోఏర్పాటు చేయాలి.ఈ ఒప్పందంలో సంతకాలు చేసిన వారిలో శ్రీ బాగ్ ఒప్పందం కమిటీ చైర్మెన్ కడప కోటిరెడ్డి, సభ్యులుగా కల్లూరు సుబ్బారావు , హెచ్. శీతారామిరెడ్డి , భోగరాజు పట్టాభి రామయ్య,కొండా వెంకటప్పయ్య, పప్పుధి రామాచార్యులు, ఆర్. వెంకటప్ప నాయుడుగా వున్నారు.శ్రీబాగ్ ఒప్పందం తర్వాత రాయలసీమ వాసులు మనస్ఫూర్తిగా ప్రతేతెలుగు రాష్ట్ర ఉద్యమంలోపాల్గొన్నారు. ఫలితంగా 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.రాయలసీమకు సాంస్కృతిక రాజధాని వంటి బళ్ళారి కేంద్రంగా వున్న జిల్లాలో చాలా భాగం మైసూరు (ప్రస్తుతం కర్నాటక) రాష్ట్రంలో కలిపి వేశారు.రాయలసీమలో 7.2 లక్షల ఎకరాలు సాగుకు ఉ



పయోగపడే కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు (1951)ను మూలనపడేశారు.శిశువుకు దక్కని స్తన్యం లాగా "సీమ" కు చుక్క నీరు దక్కని నాగార్జున సాగర్ను కృష్ణ- పెన్నార్ బదులు నిర్మించినారు. రాజధానిని కృష్ణా-గుంటూరు మధ్య ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగినాయి. రాయలసీమ శాసనసభ్యులు రాజీనామాలకు సిద్ధయ్యారు. విధిలేక కర్నూలును రాజధానిగా ఏర్పాటు చేశారు.కర్నూలు రాజధాని మూడేళ్ళు ముచ్చటగానే మిగిలిపోయింది. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడేసరికి రాజధానిని కాస్తా హైదరాబాదుకు తరలించుకు పోయినది కోస్తాంధ్ర, తెలంగాణా కంటే కూడా రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిందని, రాష్ట్ర విభజన కోసం వేసిన శ్రీకృష్ణ కమిటీ కూడా పేర్కొన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణా విడిపోయాక కొద్దిపాటి మార్పులు, చేర్పులతో పాత ఆంధ్ర రాష్ట్రమే ఆంధ్రప్రదేశ్ యిప్పుడు మిగిలిపోయింది. అదే అన్యాయం యిప్పటికీ కొనసాగుతుంది. కర్నూలులో వున్న రాజధాని కోస్తా జిల్లాలకు వెళ్ళిపోయింది. హైకోర్టు అక్కడికే, ఎయిమ్స్ అక్కడికే,వ్యవసాయ విశ్వవిద్యాలయం అక్కడికే, ఇండస్ట్రియల్ కారిడార్ అక్కడికే,రాయలసీమ వాసులు ఋతుపవనాలకే కాదు, తరతరాలుగా పాలకులకు కూడా సవతి బిడ్డలయ్యారు.యీ అన్యాయము యిలాగే కొనసాగితే రాయలసీమ భవిష్యత్తు ఏమిటి?కళ్ళల్లో యింకా నీరు యింకకుండా వుంటే, గుండే తడి ఆరకుండా వుంటే రండి, రాయలసీమ భవిష్యత్తు. గురించి చర్చిద్దాం. ఏం చేయాలో ఆలోచిద్దాం. మన వాణి ఏమిటో ముక్తకంఠంతో వినిపిద్దామన్నారు.

## శ్రేష్ట విద్యార్థుల స్థానికత అంశంపై వివిధ శాఖల మంత్రులను కలిసిన తల్లిదండ్రులు



కర్నూలు అక్టోబర్ 15 వుదయం న్యూస్ బ్యూరో :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సిల ఉచిత విద్యా పథకం శ్రేష్ట ద్వారా ఇతర రాష్ట్రాలలో చదివిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులను స్థానికులుగా పరిగణించి జీ.వో.ఎంఎస్.నం:20 నుండి మినహాయింపునిస్తూ 9 నుండి 12వ తరగతి వరకు ఇతర రాష్ట్రాలలో చదివిన వారికి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు, హాస్టల్ వసతులను కల్పించాలని పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, ప్రకాష్, రాజు, నరసింహులు, మద్దయ్యలు ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే- టిటిడి బోర్డు పాలకవర్గ సభ్యులు ఎంఎస్ రాజులను కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులకు శాపంగా మారిందని, స్థానికేతర కోటాలో ఇంజనీరింగ్, వైద్య విద్యలలో సీట్లు కేటాయిస్తే లక్షల రూపాయల ఫీజులు కట్టుకోలేమని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారం అవ్వకపోతే మా పిల్లలకు ఉన్నత విద్యను దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ శ్రేష్ట విద్యార్థుల స్థానికత సమస్యని విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వుదయం



## విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించుకుంటే చర్యలు తప్పవు.

**జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్.**



తిరుపతి, అక్టోబర్ 15, వుదయంప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంలో ప్రధానోపాధ్యాయుళ్ళు నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ అన్నారు. బుధవారం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే గుడ్డు నాణ్యత రహితంగా ఉందని గుర్తించారు. గుడ్డు చిన్నదిగా ఉండడం ప్రధానోపాధ్యాయులు వాటిని పరిశీలించకుండా తీసుకోవడంపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలలో ఎలాంటి రాజీ పడకుండా విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఏ2 పరీక్షలను ఆయన పరిశీలించారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థిలను పోటీ పరీక్షలకు సిద్ధం చేసే విధంగా ప్రతి పరీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని అయన తెలిపారు.

## నిర్లక్ష్యపు పోస్ట్ మాస్టర్ మాకొద్దు బాబోయ్

- పోస్టల్ పథకాలు ఫుల్..విధి నిర్వహణలో నిల్.
- సమయపాలన పాటించని వద్దిరాల పోస్ట్ మాస్టర్. నాగరాజు
- పట్టించుకోని ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెడెంట్



ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, (వుదయం ప్రతినిధి) పోస్టల్ శాఖ దశాబ్దాల కాలం నుండి ప్రజల మననుల్లో సుస్థిర స్థానం సాధించిందనేది జగమెరిగిన సత్యం, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తన ఉనికిని కాపాడుకుంటూనే ప్రజాసేవలో దూసుకుపోతోంది పోస్టల్ శాఖ. ఇటువంటి శాఖలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అధికారులు, సిబ్బందికి ఓర్పు, నేర్పు, సహనము సహజ లక్షణాలుగా ఉంటాయి. ప్రజలకు సరైన అక్షర జ్ఞానం లేకపోయినా ప్రజలందరితో మమేకమై గ్రామీణ ప్రాంతపు తపాలా సిబ్బంది ఎంతో నిబ్బరంగా విధులు నిర్వహించడం జగద్విదితం. ఇటువంటి ప్రాముఖ్యతను సంతరించుకున్న పోస్టల్ శాఖలో వద్దిరాల పోస్ట్ ఆఫీస్ కు ఇటీవల కాలంలో వద్దిరాలకు వచ్చిన పోస్ట్ మాస్టర్ నాగరాజు అధికారి, మరియు కార్యాలయంలో పనిచేసే జుబేదు ( బాషా ) సిబ్బంది నిర్లక్ష్యపు విధి నిర్వహణతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో సక్రమంగా భాషించడం తెలియని సదరు అధికారుల దూషణలు, నిర్లక్ష్యపు సమాధానాలతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ రకాల కారణాలు చూపి కాల పరిమితి దాటిన పొదుపు మొత్తాలను సైతం ఆలస్యం చేయడం, ఎవరైనా అడిగితే దురుసు తనముతో కూడిన నిర్లక్ష్యపు సమాధానాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. పెద్ద సార్ మాత్రం పోస్టల్ శాఖ సమయం 10 గంటలకైతే ఈ సారుగారు మాత్రం 11 నుండి 12 గంటలకి వస్తారు. వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోతారు.ఇదే విషయమై పాత్రికేయులు ఎంక్వయిరీ చేయగా పోస్ట్ ఆఫీస్ వద్దకు వెళ్లిన విలేకరులతో కూడా ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండ్ కూడా కాల్ చేసుకోండి కావాలంటే సెల్ నెంబర్ కూడా ఇస్తానంటున వైనం,నా పనితీరు ఇంతే అంటున్న పోస్టల్ పోస్టుమాస్టర్ నాగరాజు, ఏది ఏదేమైనప్పటికీసదరు అధికారికి గాని సిబ్బందికి గాని పూర్తిగా పని విధానం తెలియదనే విషయం తేటతెల్లమైంది. ఇటువంటి అధికారుల వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నారు. పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు గ్రామ ప్రాంతాలలో ప్రజలతో మమేకమయ్యే అధికారులను నియమించాలని చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా డిబిఎస్ లో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



డిబిఎస్ ప్రతిభ అవార్డులు బహుకరణకావలి, అక్టోబరు 15, (వుదయం న్యూస్):కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా చేపట్టారు . సందర్భాన్ని పురస్కరించుకొని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు పేరు మీద ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు బహుకరించటం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డాక్టర్ రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీద ఇంజనీరింగ్ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అలాగే పాలిటెక్నిక్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు గారి జ్ఞాపకార్థం ప్రతిభ అవార్డులను బహుకరించటం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు ఇవ్వడం వాళ్లకి ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కావలి పరిసర ప్రాంతాల్లో ఉండేటువంటి ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు విద్యావంతులైన ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు బహుకరించబడుతుందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఈ ప్రతిభ అవార్డులు ప్రతి సంవత్సరం ఏపీజే అబ్దుల్ కలాం జయంతి నాడు తన తండ్రి పేరు మీద కళాశాలలో ఆయా విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వటం జరుగుతుంన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొవాలన్నారూ. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి రమేష్ బాబు, కళాశాల డైరెక్టర్ దామిశెట్టి మల్లికార్జున రావు, పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ ఆర్.వి రమణయ్య అన్ని విభాగాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు ఏపీజే అబ్దుల్ కలామ్

**అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్.**



కడప అక్టోబర్ 15 వుదయం న్యూస్‌భారతదేశ మాజీ రాష్ట్రపతి డా. ఏపీజె అబ్దుల్ కలామ్ 95వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు, ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్ ఆధ్వర్యంలో కడప నగరంలో ఉన్న బాసట చిల్డ్రన్స్ హొమ్ లో విద్యార్థులకు పుస్తకాలు, క్యాలిగ్రఫీ పుస్తకాలు, స్టేషనరీ ఇవ్వడం జరిగింది.ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, క్యాలిగ్రఫీ పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా తౌహిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు, జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశ భక్తుడు అబ్దుల్ కలామ్ ని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలామ్ సేవా సమితి సభ్యులు ఫారుక్, ఆర్డిఎస్ ఫౌండర్ జోసెఫ్ , ఎస్ఆర్పి ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రదీప్ ,శరన్ కుమార్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ అరికట్టాలి ప్రజాస్వామ్యం కాపాడాలి




ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ అవగాహన యాత్ర ఘనవిజయం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, (వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ఓటు దొంగ %-% గద్దె దిగు" అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గత నెల రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గం వ్యాప్తిగా చేరి ఓటు హక్కుల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఓటర్ల హక్కుల కోసం ఇంటింటి ప్రచారంమునిసిపాలిటీ వార్డుల్లో, బొజ్జావారిపల్లె, గోపవరం, శ్రీనివాస్ నగర్, భగత్‌సింగ్ కాలనీ, పెన్నా నగర్, కొత్తపల్లి పంచాయతీకి చెందిన అమృత నగర్ ప్రాంతాల్లో ఓటు చోరీలను అరికట్టే సంతకాల సేకరణ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి.ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ు"ఓటు హక్కు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ఓటు చోరీలు దేశానికి ప్రమాదం. రాజ్యాంగ పరిరక్షణ అంటే ప్రజల హక్కులను కాపాడటమే" అని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ, షర్మిలారెడ్డి పిలుపు మేరకు ఉద్యమం రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు."ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ" అనే నినాదంతో కార్యకర్తలు ప్రజల్లోకి చేరి అవగాహన కల్పించారు.

ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై సంతకాలు సేకరించి కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ద్వారా ఏపీ సీసీకి పంపడం జరిగింది. ఇప్పటివరకు 12,345 సంతకాలు సేకరించారు. ప్రజల స్పందన ఆనందకరం ఇర్ఫాన్ భాషగ్రామాల్లో, పట్టణంలో ఇర్ఫాన్ బాషా పర్యటించగా ప్రజలు ఘన స్వాగతం పలికారు.స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఇర్ఫాన్ బాషాకు వివరించగా, ఆయన వాటిని పార్టీ స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ప్రతి సభలో ప్రజాస్వామ్య విలువలను, ఓటు హక్కు ప్రాధాన్యాన్ని స్పష్టంగా వివరించారు. ప్రజల స్వరం అణచివేస్తున్న పాలనపై ఇర్ఫాన్ భాష ఆవేదన ఇది ప్రజల స్వరం వినిపించని పాలన. మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలు కేంద్ర నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నాయని ఇర్ఫాన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవితం భారమైందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల గళం వినిపించకపోవడం ఆందోళనకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధ్యేయం పజాస్వామ్య పరిరక్షణ భగత్‌సింగ్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలను నిలబెట్టే శక్తి కాంగ్రెస్ పార్టీదేనని ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు."ఓటు దొంగ గద్దె దిగు" ఉద్యమం ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా ప్రజాస్వామ్య బలపరిచే దిశగా ఒక బలమైన అడుగని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణే దేశ రక్షణ అనే నినాదంతో ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో సాగిన అవగాహన యాత్ర ప్రజల్లో విశేష స్పందన లభించింది అని అన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం 94 వ జయంతి



కడప అక్టోబర్ 15 వుదయం న్యూస్ విద్యార్థులను ఎంతో ప్రేమించే ఏపీజే అబ్దుల్ కాలం చివరి కార్యక్రము కూడా విద్యార్థులతో ముచ్చటిస్తూనే తమ చివరి శ్వాస విడిచినా మహనీయుడు స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం అని కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు 15వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య అన్నారు. బుధవారం నా కోపరేట్ కాలనీలో ఉన్న శ్రీ సాయి బాబా అనాధ ఆశ్రమం నందు ఆయన 94 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా కొండా సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఆయన్ను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ సోహెల్ అహ్మద్ కు ఘన సన్మానం



కడప అక్టోబర్ 15 వుదయం న్యూస్‌కడప నగరంలోని డాక్టర్ ఖలీల్ భాషా హాస్పిటల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసి) మెంబర్ గా నియమితులైన సందర్భంగా డాక్టర్ సోహెల్ అహ్మద్ ని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్.ఇలియాజ్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు అజ్మతుల్లా, జిలాన్, రిజ్వాన్, నాయకులు ఇబ్రహీం మియా, గయాజ్, బాబు భాయ్, అబ్దుల్ సుభాన్,ఫారూఖ్, ఇర్ఫాన్, తదితరులు ఉన్నారు.

## టపాసుల విక్రయదారులకు ఫైర్ సేఫ్టీ సూచనలిచ్చిన టౌన్ సిఐ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, (వుదయం ప్రతినిధి)

టపాసుల విక్రయదారులు ఫైర్ సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించాలని టూ టౌన్ సిఐ సదాశివయ్య సూచించారు. బుధవారం స్థానిక మోడంపల్లి బైపాస్ రోడ్డు లోని ఫైర్ క్రాకర్స్ షాపు యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టపాసుల దుకాణాలలో మంటలను ఆర్పే యంత్రాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు మంటలు చెలరేగకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మనం కాని.. మనం..! అప్రమత్తత అవసరం

ఇప్పుడు ఎక్కడ చూసినా ఏఐ హవానే! అయితే ఈ పరిజ్ఞానాన్ని కొందరు తమ స్వార్థానికి ఉపయోగిస్తూ.. నేరాలకు పాల్పడుతూ సవాలు విసురుతున్నారు. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. వీటిపట్ల అప్రమత్తత అవసరం!

నాడు, అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమా గొంతు, వీడియోలను ఏఐ ఆధారంగా సృష్టించి ఇటీవల ఓ వ్యక్తి.. తెలంగాణ, ఏపీ నేతలకు టోకరా వేశాడు. ఈ మధ్య కాలంలో.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ, నటుడు అమితాబ్ బచ్చన్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, తదితరుల ఏఐ ఆధారిత వీడియోలు బయటకు వచ్చాయి. కొందరు వీటిని సృష్టించి పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో వెలుగుచూశాయి.వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్ వీడియోలతో..ఏఐ సాయంతో ఎవరి ముఖాన్నైనా వీడియోలో అతికించవచ్చు. హావభావాలను, పెదవుల కదలికలను ట్రాక్ చేసి, అవి అసలైనదిగా చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇదే రీతిలో ఫొటోలను కూడా అసభ్యకరంగా రూపొందిస్తూ బెదిరింపులకు దిగుతున్నారు. ప్రముఖుల వీడియోలను డీప్‌ఫేక్ సాయంతో తమకు అనుకూలంగా సృష్టిస్తున్నారు. అసలైన గొంతును కొన్ని సెకన్ల ఆడియో ఆధారంగా సాంకేతికతతో అనుకరిస్తున్నారు. ఆ గొంతు అసలైన వ్యక్తిదే అని నమ్మిస్తూ బురిడీ కొట్టిస్తున్నారు.ఇలా గుర్తించొచ్చు... దృశ్యంలో లోపాలుపలు సందర్భాలలో మాట్లాడుతున్న మాటలకు, నోటి కదలికలకు సరిపోలకపోవడం. అసహజంగా కళ్లు మూయడం, తెరవడం. లైటింగ్‌లోనూ తేడాలు కనిపిస్తాయి. ముఖంపై వెలుతురు, నీడ.. బ్యాక్ గ్రౌండ్‌తో సరిపోలకపోవడం. ముఖం చుట్టూ అంచులు ఫ్లిక్కరింగ్ అవడం గమనించొచ్చు.



. గొంతులో కనిపించని హావభావాలుఫ్లాట్‌గా స్వరం వినిపించడం. గొంతులో సహజంగా కనిపించే ఎటువంటి భావోద్వేగాలు ఉండవు. ఆడియో, వీడియో మధ్య కొన్ని సెకన్ల తేడా ఉంటుంది. సంభాషణలో అసహజమైన విరామాలు. మాటలు యాంత్రికంగా, బట్టీ పట్టినట్లుగా ఉంటాయి.. యాంత్రిక ప్రవర్తనతలను కదపకపోవడం, ముఖంలోని లోపాలు బయటపడకుండా ఉండేందుకు తలను స్థిరంగా ఉంచడం. అప్పటికప్పుడు చెప్పిన పనులు చేయకపోవడం. తల పక్కకు తిప్పడం, ఏదైనా వస్తువును చూపించడం, వంటి వాటిని చేయలేవు. నానాటికీ ఎగబాకుతున్న ఏఐ నేరాలుదేశంలో దాదాపు 72 శాతం సంస్థలు గత ఏడాది.. ఏఐ ఆధారిత దాడుల బారిన పడ్డాయని ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే వెల్లడిస్తోంది. ఇందులో 70 శాతం సంస్థలు గతంతో పోలిస్తే రెండు రెట్లు, 12 శాతం సంస్థలు ఏకంగా మూడు రెట్లు వీటి బారిన పడ్డాయి. 21 శాతం సంస్థలకైతే ఈ తరహా దాడులు, మోసాలను కనీసం గుర్తించగలిగే సామర్థ్యం కూడా లేకపోవడం గమనార్హం. భారతీయులు గతేడాది ఈ నేరాల బారిన పడి ఏకంగా రూ.20 వేల కోట్ల వరకు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకున్నారు. జాగరూకతతో అడ్డుకట్ట..ఏఐ ఆధారిత సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి అటు పోలీసులకు, ఇటు సాధారణ ప్రజలకు సవాలు విసురుతున్నాయి. వీడియోలను మరింతగా తరచి చూస్తే.. అనేక లోపాలు కనిపిస్తాయి. వీటి ద్వారా నకిలీనా..? అసలా..? అన్నది గుర్తించొచ్చు.

డీప్‌ఫేక్ వీడియోల ద్వారా డబ్బు పంపమని లేదా వ్యక్తిగత సమాచారం ఇవ్వమని ఒత్తిడి చేస్తారు. ఈ నేరాలపై విస్తృతంగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. వీటిని రూఢి చేసుకున్న తర్వాతే విశ్వసించాలి.